ఐసీయూలో రూపీ

- డాలర్ దెబ్బకు రోజుకింత పడిపోతున్న మారకపు విలువ
- మరో 4 పైసలు క్షీణించి ఆల్‌టైమ్ కనిష్ఠ స్థాయి 85.15కు చేరిక

ముంబై, డిసెంబర్ 24: డాలర్ దెబ్బకు రూపాయి ఏమాత్రం నిలబడలేకపోతున్నది. ఫారెక్స్ మార్కెట్‌లో అమెరికా కరెన్సీతో పోల్చితే భారతీయ కరెన్సీ మారకం విలువ మళ్లీ ఆల్‌టైమ్ కనిష్ఠానికి దిగజారింది మరి. మంగళవారం మరో 4 పైసలు పడిపోవడంతో మునుపెన్నడూ లేనివిధంగా 85.15 వద్దకు చేరింది. దీంతో ఇంటర్‌బ్యాంక్ ఫారిన్ ఎక్స్చేంజ్‌లో గత 4 రోజులుగా రూపీ 85పైనే ఉంటున్నట్టైంది. గత గురువారం తొలిసారి 85 మార్కును దాటిన విషయం తెలిసిందే. సోమవారం కూడా 7 పైసలు నష్టపోగా.. ఈ రెండు రోజుల్లో 11 పైసలు కోల్పోయింది.

పతనం వెనుక..

డిసెంబర్ నెల ముగుస్తుండటంతో దేశీయ మార్కెట్‌లోని దిగుమతిదారులపై చెల్లింపుల ఒత్తిడి ఉంటుందని, ఈ క్రమంలోనే డాలర్లకు పెరుగుతున్న డిమాండ్.. రూపీని మరింత బలహీనపరుస్తున్నదని ఫారెక్స్ ట్రేడర్లు చెప్తున్నారు. పైగా జనవరిలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ రాబోతున్నారు. దీంతో మళ్లీ సుంకాల సమరం మొదలవుతుందన్న అంచనాలు గట్టిగా వినిపిస్తున్నాయి. ఫలితంగా డాలర్ల కోసం భారతీయ దిగుమతిదారులు ఎగబడిపోతున్నారు. కాగా, ఫెడ్ రిజర్వ్ కఠిన ద్రవ్య వైఖరి దిశగా వెళ్తుండటం కూడా రూపీ కష్టాల్ని పెంచిందన్న అభిప్రాయాలూ ఉన్నాయి. ఇక దేశీయ మార్కెట్ల నుంచి ఆగని విదేశీ మదుపరుల పెట్టుబడుల ఉపసంహరణలు సైతం పరిస్థితుల్ని ఇంకా దిగజార్చుతున్నాయి. మొత్తానికి రూపాయి పతనం.. దేశీయ దిగుమతుల్ని ఖరీదెక్కిస్తుండగా, ద్రవ్యోల్బణం, ద్రవ్య పరపతి, చివరకు దేశ ఆర్థిక వ్యవస్థల్నే ప్రమాదంలోకి నెడుతున్నది.

నేడు స్టాక్ మార్కెట్లకు సెలవు

క్రిస్‌మస్ సందర్భంగా బుధవారం స్టాక్, ఫారెక్స్, కమోడిటీ మార్కెట్లకు సెలవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ 4 రోజులకు పరిమితమైంది. ఇదిలా ఉంటే మంగళవారం సెన్సెక్స్ 67, నిఫ్టీ 26 పాయింట్లు క్షీణించాయి.

జోరుగా ఎయిర్ ట్రాఫిక్

గత నెల దేశీయంగా 12% పెరిగిన ప్రయాణీకులు • నవంబర్‌లో 1.42 కోట్లుగా నమోదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: దేశంలో విమాన ప్రయాణీకుల రద్దీ పెరిగింది. దేశీయంగా ఎయిర్ ప్యాసింజర్స్ గత నెల దాదాపు 12 శాతం పెరిగినట్టు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసిన తాజా లెక్కలు చెప్తున్నాయి. దేశవ్యాప్తంగా ఆయా మార్గాల్లో భారతీయ సంస్థలకు చెందిన విమాన సర్వీసులు నవంబర్‌లో 1.42 కోట్ల మంది ప్రయాణీకులను మోసుకెళ్లినట్టు డీజీసీఏ వెల్లడించింది. ఈ ఏడాదితో పోల్చితే గత ఏడాది నవంబర్‌లో 11.90 శాతం తక్కువగా ప్రయాణీకులు నమోదయ్యారని పేర్కొన్నది. నాడు 1.27 కోట్లేనని తమ నివేదికలో డీజీసీఏ స్పష్టం చేసింది. ఇక ఈ ఏడాది అక్టోబర్‌లో విమాన ప్రయాణీకుల రద్దీ 1.36 కోట్లుగా ఉన్నది.

ఇండిగో టాప్

దేశీయ విమానయాన మార్కెట్‌లో ఇండిగో వాటా అత్యధికంగా 63.6 శాతంగా ఉన్నది. ఆ తర్వాత ఎయిర్ ఇండియా (24.4 శాతం), ఆకాశ ఎయిర్ (4.7 శాతం), స్పైస్‌జెట్ (3.1 శాతం), అలయెన్స్ ఎయిర్ (0.7 శాతం) ఉన్నాయి. వీటిలో అలయెన్స్ ఎయిర్ మినహా మిగతా సంస్థల వాటా గతంతో పోల్చితే పెరగడం గమనార్హం. ఇదిలావుంటే ఈ ఏడాది జనవరి-నవంబర్ మధ్య దేశీయ విమానయాన సంస్థలు చూసిన ప్రయాణీకులు 14.64 కోట్లుగా ఉన్నారు. నిరుడు ఇదే సమయంలో 13.82 కోట్లుగా ఉన్నారు. దీంతో వార్షిక వృద్ధి 5.91 శాతంగా ఉన్నది.

ఆన్ టైమ్‌లో..

దేశీయ ఎయిర్‌లైన్స్‌లో ఆన్ టైమ్ పర్ఫార్మెన్స్ (ఓటీపీ)పరంగా ఇండిగో 74.5 శాతంతో అన్నింటికంటే ముందున్నది. బెంగళూరు, ఢిల్లీ, హైదరాబాద్, ముంబై విమానాశ్రయాల్లో నమోదైన రికార్డులనుబట్టి షెడ్యూల్ ప్రకారం నవంబర్‌లో ఎక్కువగా ఇండిగో విమాన సర్వీసులే నడిచినట్టు తేలింది. ముందుగా ప్రకటించిన సమయానికే ప్రయాణీకులకు అత్యధిక ఇండిగో విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయని డీజీసీఏ తెలిపింది. ఈ విషయంలో ఆకాశ ఎయిర్ 66.4 శాతంతో రెండో స్థానంలో, స్పైస్‌జెట్ కూడా 62.5 శాతంతో ఫర్వాలేదనిపించింది. కానీ 58.9 శాతంతో అలయెన్స్ ఎయిర్, 58.8 శాతంతో ఎయిర్ ఇండియా చివర్లో నిలిచాయి. ఈ క్రమంలోనే గత నెల విమానాల ఆలస్యంతో సుమారు 2.25 లక్షల మంది ప్రయాణీకులు అసౌకర్యానికి గురైనట్టు డీజీసీఏ ప్రకటించింది. 624 మంది నుంచి ఫిర్యాదులు కూడా వచ్చినట్టు చెప్పింది. అలాగే విమానాల రద్దుతో 27,577 మంది ప్రయాణీకులు ప్రభావితమైనట్టు పేర్కొన్నది.

హైదరాబాద్‌దే హవా

ఈ ఏడాది పర్యాటకుల తాకిడి అత్యధికంగా ఉన్న నగరాల్లో హైదరాబాద్ ముందున్నదని తమ 'ట్రావెలోపీడియా 2024' వార్షిక నివేదికలో ఓయో తెలిపింది. మంగళవారం విడుదలైన ఈ రిపోర్టులో హైదరాబాద్ తర్వాతి స్థానాల్లో బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా ఉన్నట్టు తేలింది. ఇక రాష్ట్రాలపరంగా ఉత్తరప్రదేశ్ మొదటి స్థానాన్ని నిలబెట్టుకున్నది. ఈ రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలను చూసేందుకు ఎక్కువమంది టూరిస్టులు బుకింగ్ చేసుకున్నట్టు ఓయో తెలియజేసింది. మహారాష్ట్ర, తెలంగాణ, కర్ణాటకలకూ డిమాండ్ బాగానే కనిపించిందని పేర్కొన్నది. కాగా, ఆధ్యాత్మిక యాత్రల పరంగా చూసినట్టైతే పూరీ, వారణాసి, హరిద్వార్ ముందు వరుసలో ఉన్నాయి.

క్విక్ కామర్స్‌తో కిరాణా స్టోర్లకు దెబ్బ

టెక్నాలజీ సహాయం అందించాలని కోరుతున్న రిటైలర్ల అసోసియేషన్

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: క్విక్ కామర్స్ సేవలనుంచి ఎదురవుతున్న పోటీని తట్టుకోవాలంటే కిరాణా స్టోర్లకు వెంటనే మెరుగైన సాంకేతిక సేవలు అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని రిటైలర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(ఎఫ్ఆర్ఏఐ) కోరుతున్నది. క్విక్ కామర్స్ సేవలను ఇప్పటికే స్విగ్గీ, బ్లింకిట్, జెప్టోలు ప్రారంభించాయని, దీంతో కొనుగోలుదారులు ఇంటికే పరిమితమయ్యే అవకాశాలున్నాయని, ఈ నేపథ్యంలో కిరాణా దుకాణాదారులు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉన్నదని, వెంటనే కేంద్రం జోక్యం చేసుకొని కిరాణా దుకాణాదారులకోసం ప్రత్యేకంగా టెక్నాలజీ వ్యవస్థను అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నాయి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 42 రిటైల్ అసోసియేషన్ కింద 80 లక్షల మైక్రో, చిన్న మధ్యతరహా రిటైలర్లు ఉపాధి పొందుతున్నారు. ఇప్పటికే కిరాణా దుకాణాలు తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని, నూతన కస్టమర్లను అవసరాలను తీర్చడానికి చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ఇప్పుడు క్విక్ కామర్స్ కూడా ప్రవేశించడంతో వీటిపై పిడుగుపడినట్లు అయిందని ఎఫ్ఆర్ఏఐ ప్రతినిధి మిశ్రా తెలిపారు. కిరాణా స్టోర్ల కంటే క్విక్ కామర్స్ సంస్థలు అధికంగా రాయితీలు ఇస్తున్నాయని, అతిపెద్ద గిడ్డంగులు, అధిక కస్టమర్లు కలిగివుండటంతో వీటిపై ప్రతికూల ప్రభావం పడనున్నదన్నారు. క్విక్ కామర్స్ సంస్థలు ప్రవేశించడంతో పోటీ మరింత పెరిగిందన్నారు.

పెన్షన్ కాల్స్‌కు చెక్!

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: అవాంఛిత కాల్స్ లేదా ఆయాచిత వాణిజ్య ఎస్ఎంఎస్‌లు చెక్ పెట్టడానికి కేంద్రం సిద్ధమైంది. ఇందుకు సంబంధించి మార్గదర్శకాలు రూపొందిస్తున్నట్లు, వచ్చే నెలలో వీటిని విడుదల చేయబోతున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖారే తెలిపారు. వాటాదారుల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా రూపొందించిన ఈ మార్గదర్శకాలు టెలికం నియంత్రణ మండలి ట్రాయ్ నిబంధనలకు అనుగుణంగా ఉంటుందని జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన చెప్పారు. వ్యాపార సంస్థల పాత్రకు సంబంధించి మార్గదర్శకాల రూపకల్పనలో మంత్రిత్వ శాఖ కీలకంగా చర్చిస్తున్నదన్నారు.

ఉద్యోగ కల్పనపై దృష్టి సారించండి

- **ప్రధానికి ఆర్థిక వేత్తల సూచన**

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: వచ్చే సార్వత్రిక బడ్జెట్‌లో తీసుకునే నిర్ణయాలపై ప్రధాన ఆర్థికవేత్తలతో ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఉద్యోగ కల్పన, వ్యవసాయక ఉత్పాదకత, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయించే నిధులు పెంచాలని ఈ సందర్భంగా ప్రధానికి ఆర్థికవేత్తలు సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు, భౌగోళిక రాజకీయ ఒత్తిళ్లు, ముఖ్యంగా యువతలో ఉపాధిని పెంపొందించే వ్యూహాలు, ఆయా రంగాల్లో స్థిరమైన ఉద్యోగాలు సృష్టించడం వంటి అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని ఆర్థికవేత్తలు సూచించారు.

హోండా నయా ఎస్‌పీ 160

ప్రారంభ ధర రూ.1.21 లక్షలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 24: ద్విచక్ర వాహన సంస్థ హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా.. దేశీయ మార్కెట్లోకి నయా బైకు 'ఎస్‌పీ160'ని పరిచయం చేసింది. హై-టెక్ ఫీచర్‌తోపాటు అధిక పనితీరుతో రూపొందించిన ఈ బైకు కస్టమర్లకు నూతన రైడింగ్ అనుభవం కల్పించేవిధంగా తీర్చిదిద్దినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. రెండు రకాల్లో లభించనున్న ఈ హోండా ఎస్‌పీ 160 మాడల్ సింగిల్ డిస్క్ ధర రూ. 1,21,951 కాగా, డబుల్ డిస్క్ ధర రూ. 1,27,956గా నిర్ణయించింది. ఈ ధరలు ఢిల్లీ షోరూంనకు సంబంధించినవి. ఈ సందర్భంగా కంపెనీ ఎండీ తుత్సుము ఒటాని మాట్లాడుతూ..కస్టమర్ల అభిరుచికి తగ్గట్టుగా ఈ నూతన ఎస్‌పీ160ని రూపొందించినట్లు, బ్లూటూత్ కనెక్టెడ్‌తో టీఎఫ్‌టీ డిస్‌ప్లే ఉండటంతో నావిగేషన్ ఆధారంగా తాము వెళ్లాలనుకున్న చోటికి సులభంగా చేరుకోవచ్చునన్నారు.

గడువులోగా పనులు పూర్తి చేయాలి

కలెక్టర్ సత్యశారద

ఖిలావరంగల్, డిసెంబర్ 24 : కలెక్టరేట్‌లో మంగళవారం పలు అభివృద్ధి పనులపై కలెక్టర్ సత్యశారద అధికారులతో సమీక్షించారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కు, విమానాశ్రయం ఏర్పాటు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, నేషనల్ హైవే, గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ పనులు గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్వో విజయలక్ష్మి, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ స్వామి, ఇండస్ట్రీయల్ జీఎం సాల్మన్‌రాజ్, తహసీల్దార్లు పాల్గొన్నారు. అలాగే, అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వినియోగదారుల సమస్యల పరిష్కారంపై జిల్లా యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో డీఈవో జ్ఞానేశ్వర్, డీఎస్‌వో కిష్టయ్య, డీసీఐసీ అధ్యక్షుడు గిరగాని సుదర్శన్‌గౌడ్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, సారంగం, బెజ్జంకి ప్రభాకర్, సంపత్, లక్ష్మయ్య, వెంకన్న పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

రాయపర్తి, డిసెంబర్ 24: మండలకేంద్రంలోని రైతు వేదికలో 45 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రూ. 45,00,720 విలువైన చెక్కులతోపాటు 39 మందికి రూ. 12,90,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం జాతీయ ఆహార భద్రతా మిషన్‌లో భాగంగా ప్రభుత్వం రైతులకు 40 శాతం రాయితీపై మంజూరు చేసిన ధాన్యం విత్తనాలను అందించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ముల్కనూరి శ్రీనివాస్, ఎంపీడీవో గుగులోత్ కిషన్‌నాయక్, ఏవో గుమ్మడి వీరభద్రం, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ తిరుమల మాధభూషణ కృష్ణమాచార్యులు, జాటోత్ హమ్యానాయక్, ఈదులకంటి రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

వరంగల్‌చౌరస్తా, డిసెంబర్ 24: షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన ఘటన వరంగల్ 36వ డివిజన్ చింతల్‌లో జరిగింది. బాధితుల కథనం ప్రకారం.. ఎండీ దస్తగిరి తన తల్లితో కలిసి చింతల్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న అద్దె ఇంట్లో నివాసముంటున్నాడు. మంగళవారం ఉదయం నిద్ర లేచేసరికి షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఇల్లు మొత్తం వ్యాప్తించాయి. వెంటనే ఇరుగుపొరుగు వారితో కలిసి మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశాడు. ఇంట్లోని వస్తువులను బయటకు తీస్తున్న క్రమంలో దస్తగిరి ముఖంతోపాటు కుడి చేయికి గాయాలయ్యాయి. యువకుడిని అంబులెన్స్‌లో ఎంజీఎం దవాఖానకు తరలించారు. ఈ ప్రమాదంలో రూ. 2.50 లక్షల ఆస్తినష్టం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఘటనా స్థలానికి ఖిలా వరంగల్ తహసీల్దార్ బండి నాగేశ్వర్‌రావు సందర్శించారు. అలాగే, ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్న బాధితుడిని బీఆర్ఎస్ మైనార్టీ రాష్ట్ర నాయకుడు సయ్యద్ మసూద్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. కాగా, చింతల్ ప్రాంతంలో హై వోల్టేజ్ సమస్యలు నమోదవుతున్నా విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దస్తగిరిని పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వేల్పుగొండ యాకయ్య, గడల రమేశ్, నవీన్ ఉన్నారు.

మంటల్లో కాలిపోయిన వస్తు సామగ్రి

15వ డివిజన్‌లో పత్తి దగ్ధం

గీసుగొండ : గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ ప్రగతి ఇండస్ట్రియల్ ఏరియాలోని శ్రీనర్సింహదత్త జిన్నింగ్ మిల్లులో షార్ట్ సర్క్యూట్‌తో పత్తి దగ్ధమైనట్లు సీఐ మహేందర్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం పత్తిని జిన్నింగ్ చేసేందుకు విడి పత్తిని లోడ్ చేస్తున్న క్రమంలో ట్రాక్టర్ బ్యాటరీ నుంచి నిప్పురవ్వలు ఎగిసి పడి పత్తికి అంటుకున్నాయి. యజమానులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వగా వారి వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. రూ. 2 లక్షల విలువైన పత్తి కాలినట్లు అగ్నిమాపక జిల్లా అధికారి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

ప్రజల నమ్మకానికి తగ్గట్టు పని చేయాలి

ఫైళ్లను పరిశీలిస్తున్న ఏసీపీ తిరుపతి

కరీమాబాద్ : పోలీసులు ప్రజల నమ్మకానికి తగ్గట్టు పని చేయాలని మామునూరు ఏసీపీ తిరుపతి సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా మంగళవారం ఆయన మామునూరు పోలీస్‌స్టేషన్‌ను తని ఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలన్నారు. చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలన్నారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట సీఐ రమేశ్, ఎస్సైలు కృష్ణవేణి, శ్రీకాంత్ ఉన్నారు.

మెడికల్ కళాశాలలో సదరం క్యాంప్

నర్సంపేట : పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల, జనరల్ ఆస్పత్రిలో మంగళవారం సదరం క్యాంపు నిర్వహించారు. పలు మండలాలకు చెందిన అభ్యర్థులు క్యాంపునకు భారీగా తరలివచ్చారు. చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన అభ్యర్థుల వికలాంగత్వాన్ని వైద్యులు పరీక్షించారు. దాదాపు 80 మంది హాజరయ్యారు. ఈ శిబిరాన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దివ్వెల మోహన్‌దాస్ పరిశీలించారు.

సోషల్ మీడియాలో పోస్టులపై అడ్మిన్లు జాగ్రత్తగా ఉండాలి

దుగ్గొండి, డిసెంబర్ 24: సోషల్ మీడియాలో పోస్టులపై గ్రూప్ అడ్మిన్లు జాగ్రత్తలు పాటించాలని దుగ్గొండి సీఐ సాయిరమణ సూచించారు. మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ బిక్కాజిపల్లికి చెందిన 'మన గ్రామం.. మన అభివృద్ధి' వాట్సాప్ గ్రూపులో గ్రామ అభివృద్ధి విషయాలు కాకుండా సభ్యులను రాజకీయంగా రెచ్చగొట్టేలా పోస్టులు పెడుతున్నారని గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు ఫిర్యాదు చేసినట్లు పేర్కొనారు. గ్రూప్ అడ్మిన్‌తోపాటు వాయిస్ మెసేజ్ పెట్టిన సభ్యుడిపై కేసు నమెదు చేసినట్లు తెలిపారు. విచారణ చేసి వారిని రిమాండ్‌కు తరలించామనని సీఐ వెల్లడించారు. వాట్సాప్ గ్రూపుల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే మెసేజ్‌లు పెట్టొద్దన్నారు. ఆయన వెంట ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఉన్నారు.

అధికార పార్టీ నేత వేధింపుల వల్లే : బాధితుడి భార్య

తన భర్తపై అధికార పార్టీ నేత పని ఒత్తిడి చేయిస్తున్నాడని బాధితుడి భార్య రాణి తెలిపారు. ఆమె కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఈశ్వరయ్య కొన్నేళ్లుగా బిక్కాజిపల్లి జీపీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. ఈ క్రమంలో అధికార పార్టీ నాయకులు కొన్ని రోజులుగా కార్యదర్శితో ఈశ్వరయ్యను అధిక పని ఒత్తిడికి గురిచేయిస్తున్నారు. అయినా ఎంతో ఓపికతో పని చేసినా అధికార పార్టీ గ్రామస్థాయి నాయకుడు అధికారులతో మరింత ఒత్తిడి చేయిస్తున్నాడు. దీంతో తన భర్త తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడని ఆమె పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ఫిర్యాదు చేసిన వ్యక్తి పేరును పిటిషన్‌లో ఎందుకు పేర్కొనలేదని, కావాలనే ప్రతిపక్ష కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని గ్రామస్తులు చర్చించుకుంటున్నారు.

నేడు పెరిక వధూవరుల పరిచయ వేదిక

పోచమ్మమైదాన్, డిసెంబర్ 24: హైదరాబాద్ కొత్తపేటలోని శ్రీసాయి గార్డెన్‌లో పెరిక వధూవరుల పరిచయ వేదికను బుధవారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించనున్నట్లు వరంగల్ పెరిక కులం సంఘం నాయకుడు కీత విజయ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేదికను తమ పిల్లల కోసం తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు.

నల్లబెల్లికి 108 అంబులెన్స్

నల్లబెల్లి, డిసెంబర్ 24: నల్లబెల్లి మండలకేంద్రానికి ప్రభుత్వం 108 అంబులెన్స్‌ను కేటాయించింది. అంబులెన్స్ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఏబీఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పలుమార్లు కలెక్టర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు వినతిపత్రాలు ఇచ్చారు. ప్రజల అవసరాలను గుర్తించిన వైద్య ఆరోగ్య శాఖ నల్లబెల్లికి మంగళవారం 108 అంబులెన్స్ కేటాయించారు.

రైతులకు అండుబాటులో పీఎస్‌బీ

డీపవో అనురాధ

నర్సంపేట, డిసెంబర్ 24: జిల్లాలోని రైతులకు ఫాస్పరస్ సల్యూబుల్ బ్యాక్టీరియా(పీఎస్‌బీ) 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉందని డీపవో అనురాధ తెలిపారు. పట్టణంలోని రైతు వేదికలో సబ్సిడీపై జీవ నియంత్రణ ఎరువుల (మట్టిలో ప్రధాన ఫాస్ఫేట్ కరిగే బ్యాక్టీరియా) పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. జాతీయ ఆహార భద్రత మిషన్ స్కీం కింద డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ తెలంగాణ హైదరాబాద్ ఆధ్వర్యంలో జిల్లాకు 353 క్వింటాళ్ల వరి సర్టిఫైడ్ విత్తనాలు కేటాయించినట్లు చెప్పారు. యాసంగి సాగు కోసం అర్హులైన రైతులకు రాయితీపై అందిస్తాన్నారు. అలాగే, 11 టన్నుల 685 కిలోల పీఎస్‌బీని 50 శాతం రాయితీపై వరి, పప్పు ధాన్యాలు, మక్క జొన్న సాగు చేసే రైతులకు కేటాయించినట్లు తెలిపారు. కేజీ ప్యాకెట్ ధర రూ. 40 ఉండగా, 50 శాతం రాయితీపై లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎస్ఎం సారంగం, నర్సంపేట ఏడీఏ కేతిడి దామోదర్‌రెడ్డి, ఏవో కృష్ణకుమార్, ఏఈవో మెండు అశోక్, రైతులు పాల్గొన్నారు.

అందుబాటులో ఎరువులు

చెన్నారావుపేట: మండలంలోని రైతులకు కావాల్సిన ఎరువులు అందుబాటులో ఉన్నాయని డీఏవో అనురాధ అన్నారు. చెన్నారావుపేట పీఏసీఎస్ పరిధిలోని ఉప్పరపల్లి, లింగగిరి, అమీనాబాద్, చెన్నారావుపేట గోదాములను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు మోతాదుకు మించి ఎరువులు తీసుకెళ్లొద్దని కోరారు. ఆమె వెంట ఏవో గోపాల్‌రెడ్డి, ఏఈవో తిరుపతి, తదితరులు ఉన్నారు.

ఎరువులు అందజేస్తున్న డీఏవో అనురాధ

ఈ నెల 27న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ప/సి- ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ఏషియన్ కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ | SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్నన్‌ఘాట్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి | AMB ఎఎంబి సినిమాస్ - గచ్చిబౌలి
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట | ఎఎఎ సినిమాస్ - అమీర్‌పేట
ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్నన్‌ఘాట్ | లక్ష్మికళ సినీపైడ్ - మూసాపేట

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | మంత్రిమాల్ - అత్తాపూర్ | ఎం.జె.ఆర్ - నారపల్లి
PVR ఆర్.కె - బంజారాహిల్స్ | సుధ - శాలిబండ | GPR జిపిఆర్ - కూకట్‌పల్లి
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | వీఎన్ఆర్ ఎ/సి - కొంపల్లి | ఏషియన్‌రాధిక - కాప్రా
PVR ఐనాక్స్‌మాల్ - మాదాపూర్ | అపర్ణ సినిమాస్ - వల్లగడ్డ | పీవీపీప్లానెట్ ఎ/సి - కొంపల్లి
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | ఐనాక్స్ - బంజారాహిల్స్ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
PVR గలేరియా - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | మీరజ్ సినిమాస్ - ఐదిఏల్
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | మీరజ్ సినిమాస్ - చందానగర్
PVR పివిఆర్ - మూసారంబాగ్ | పశ్చిమ్‌నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
PVR ప్రెస్టిజ్ ఫైమ్ - గచ్చిబౌలి | అశోక ఎ/సి - వై.జంక్షన్ | లక్ష్మీనరసింహా - మియాపూర్
PVR బకారా - హైటెక్ సిటీ | AMR ఎఎంఆర్ - మౌలాలి | విజయలక్ష్మీ - ఎల్‌బినగర్
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి | MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట | టివోలీ - సికింద్రాబాద్
PVR PRISM మాల్ - గచ్చిబౌలి | MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
లులు మాల్ - కూకట్‌పల్లి | MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి | సినీమార్ - ఆర్.సి.పురం
CCPL - మల్కాజ్‌గిరి | ఎంక్యూబ్ - అత్తాపూర్ | షా కాంప్లెక్స్ - చింతల్
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | సినీ స్క్వేర్ - ఉప్పల్ | జెపి ఎ/సి - చందానగర్

తాళ్ళూరి ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ | విజేత 70 ఎ/సి - బోరబండ
స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటేదాన్ | శ్రీరమణ 35 - అంబర్‌పేట్
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ | సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
వెంకటరమణపద్మావతి - కాచిగూడ | రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
కోణార్క్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ | లక్ష్మీ 70 ఎ/సి - శంషాబాద్
జ్యోతి 70 ఎ/సి - ఆర్.సి.పురం | వెంకటేశ్వర - గుమ్మడిదల
అంబిలి 70 ఎ/సి - సికింద్రాబాద్ | శ్రీకృష్ణ ఎ/సి - అలియాబాద్

వరంగల్ జిల్లా
జెమిని ఎ/సి - వరంగల్ | వెంకట్రామ ఎ/సి - వరంగల్ | పివిఆర్‌ఎస్ - వరంగల్ | ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ | అశోక ఎ/సి - హన్మకొండ | శాంభవి ఎ/సి - కాజీపేట |